


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :66 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 09 మంగళవారం డిసెంబర్2025



వాట్సాప్‌లో హోరెత్తుతున్న

# సర్పంచ్ ఎన్నికల ప్రచారం

గ్రామీణ రాజకీయాలను కదిలిస్తున్న 'డిజిటల్ దెబ్బ'

మునుపెన్నడూ లేని విధంగా టెక్నాలజీ ట్రాక్ ఎక్కిన పంచాయితీ పోరు?

2

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్ :గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటాయి. అయితే, ఈసారి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో వాట్సాప్ కీలక భూమిక పోషిస్తోంది. ఒకప్పుడు ఇంటింటికీ తిరిగితేనే ఓట్లు పడేవనే నానుడిని పక్కకు నెట్టి, అభ్యర్థులు తమ ప్రచారాన్ని నేరుగా ప్రజల స్మార్ట్‌ఫోన్లలోకి తీసుకెళ్తున్నారు.

తెలంగాణ హైకోర్టులో

# ఐఏఎస్ ఆమ్రపాలికి చుక్కెదురు

తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ అక్టోబరులో డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఆమె క్యాట్‌లో సవాల్ చేశారు. దీంతో ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై డీవోపీటీ హైకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలి తరఫు న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.



# స్వతంత్రుల జోరు!



2

పార్టీలకు దీటుగా ప్రచారం...ఊహించని పోటీ!

ఖర్చుకూ వెనకాడని ఆశావాహులు...

వందల మందితో గ్రామాలు హోరెత్తిస్తున్న అభ్యర్థులు!

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్:స్థానిక సంస్థల ఎన్నికల పోరులో ఈసారి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులు ఊహించనిరీతిలో దూసుకుపోతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఏమాత్రం తీసిపోకుండా, వారికి దీటుగా తమ ప్రచారాన్ని హోరెత్తిస్తూ గ్రామంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు.



డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులు

డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్ల పెట్టుబడులు

ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్ల పెట్టుబడులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' మొదటి రోజున భారీగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయి. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, ఫ్యూచర్ సిటీలో జరిగిన ఈ సదస్సులో వివిధ కంపెనీలతో రూ.1.88 లక్షల కోట్ల మేర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో ఆయా కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయి.

వ్యర్థాలను శక్తిగా మార్చుతున్న 2

# మోడల్ దేశానికి ఆదర్శం

-తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో జిహెచ్‌ఎంసీ వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు ఆకర్షణ

హైదరాబాద్, డిసెంబర్ 8

భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో జీ హెచ్ ఎం సి ఏర్పాటు చేసిన నెట్ జీరో పేవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి దిశగా వేస్ట్ టు ఎనర్జీ మోడల్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం వ్యర్థాల నిర్వహణలో భారతదేశంలోనే ముందడుగు వేసి, వాటిని శక్తిగా మారుస్తూ ఉన్నత మోడల్‌గా నిలుస్తోంది.

ప్రస్తుతం జిహెచ్‌ఎంసీ నిర్వహిస్తున్న మూడు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు రోజుకు సుమారు 3,500 టన్నుల (రీప్రోసెస్డ్ డ్రై వెస్ట్) ను శుద్ధి చేసి, 12 లక్షల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. రీసైకిల్ చేయలేని కఠిన వ్యర్థాలను ప్రాసెస్ చేసి శక్తిగా మారుస్తున్న ఈ ప్లాంట్లు, నగర వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తున్నాయని అధికారులు వివరించారు.

# కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు



కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె. శంకర అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా, శంకర పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది.

# వాట్సాప్‌లో హోరెత్తుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారం

సోషల్ మీడియా ప్రభావం నగరాల నుంచి పల్లెలకు చేరడంతో, పంచాయతీ రాజకీయం ఊహించని డిజిటల్ మలుపు తీసుకుంది. ఎలక్షన్ వార్ రూమ్...ప్రతీ 'గ్రూప్' ఒక కేంద్రం ప్రస్తుతం ప్రతీ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు ప్రతీ ఇంటికి ఒక స్మార్ట్‌ఫోన్ ఉండటంతో, అభ్యర్థులు వాట్సాప్‌ను ఒక శక్తిమంతమైన ప్రచార సాధనంగా వాడుకుంటున్నారు.'మా ఊరు - మా సర్పంచ్' పేరుతో స్పెషల్ గ్రూప్‌లు సృష్టించడం, వాటిలో పెద్ద సంఖ్యలో ఓటర్లను చేర్చడం మామూలైపోయింది.గ్రూప్‌లలో పోటీ చేసే అభ్యర్థుల హామీలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలు, మద్దతుదారుల వీడియో సందేశాలు నిరంతరాయంగా పోస్ట్ అవుతున్నాయి.కేవలం అభ్యర్థుల ప్రచారం మాత్రమే కాదు, ప్రత్యర్థులపై వ్యంగ్య పోస్టులు, విమర్శనాత్మక మీమ్‌లు కూడా గ్రూప్‌లలో వైరల్ అవుతున్నాయి. ఓటరుకు చేరువ... ఖర్చుకు దూరం వాట్సాప్ ప్రచారం వలన అభ్యర్థులకు ఖర్చు గణనీయంగా తగ్గింది. మైకులు, కరపత్రాలు, బహిరంగ సభల నిర్వహణకు అయ్యే ఖర్చుతో పోలిస్తే, వాట్సాప్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది ఓటర్లను చేరుకోవడం సులభమైంది."మొదట్లో పెద్దాయన, ముసలమ్మలకు వాట్సాప్‌లో చెప్పడం అర్థం కాదేమో అనుకున్నాం. కానీ, ఇప్పుడు వాళ్లకు కూడా వాటిని చూసి పంపించే మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు. మేం పెట్టే మెసేజ్, వీడియో ప్రతీ ఓటరుకి క్షణాల్లో చేరుతోంది. ఇదివరకు లేని వేగం ఈ ప్రచారానికి వచ్చింది." - శ్రీగ్రామం పేరురి నుండి ఒక అభ్యర్థి ఎన్నికల ఏజెంట్. డిజిటల్ ఫైర్ వివాదాల వేదికగా కూడావాట్సాప్ ప్రచారం ఎంత ఉపయుక్తమో, అంతగా ప్రమాదకరంగా కూడా మారుతోంది. తప్పుడు సమాచారం (ఫేక్ న్యూస్), అసత్య ఆరోపణలు, ఎడిట్ చేసిన వీడియోలు సైతం క్షణాల్లో గ్రామం నలుమూలలకూ వ్యాపిస్తున్నాయి. ఈ డిజిటల్ యుద్ధంలో నిజానిజాలు తెలుసుకునే సమయం లేక ఓటర్లు గందరగోళానికి గురవుతున్నారు.కొన్ని గ్రామాల్లో వాట్సాప్ గ్రూప్‌లలోని పోస్టింగుల కారణంగా వ్యక్తిగత విమర్శలు, ఘర్షణలు సైతం తలెత్తుతున్నట్లు సమాచారం. సాంప్రదాయ ప్రచారానికి వాట్సాప్ ఒక సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా నిలవడమే కాకుండా, గ్రామ రాజకీయాల స్వరూపాన్ని సమూలంగా మార్చేసింది. పల్లె పోరు ఇకపై కేవలం వీధుల్లో కాదు, డిజిటల్ స్క్రీన్‌ల మీదా కూడా జరుగుతోందన్నది ఈ ఎన్నికల ప్రధానాంశం.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా -సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల మహేందర్ రెడ్డి

కమలాపూర్, డిసెంబర్ 8 హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల్ గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వర్ల పల్లి గ్రామం గ్రామ అభివృద్ధి దేయంగా పనిచేస్తా సర్పంచ్ అభ్యర్థిగా పెండ్యాల మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వెంకటేశ్వర్ల పల్లి గ్రామం సచ్చేంతంగా మా గ్రామస్తులు అందరం కలిసి అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఎందుకంటే మా గ్రామ రైతుల ఉపయోగం కొరకు వాగు మీద లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసుకోవడం జరిగింది. ఏడు కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసుకోవడం జరిగింది. ఐదు కోట్ల 40 లక్షలతో మంజూరు చేయించుకున్నాం. రెండు కోట్ల 46 లక్షలతో గ్రామపంచాయతీ పరిధిలో స్టెప్ స్టేషన్ మంజూరు చేయించుకున్నాము. రెండు కోట్ల 73 లక్షలతో ఇంటర్నల్ సి సి రోడ్డు కూడా మంజూరు చేయించుకున్నా ఎందుకంటే సచ్చేదంగా ఏ పార్టీకి సపోర్ట్ చేసిన అధికారులు ఎవరు ఉన్నాఎవరికైనాఅందరూ నావాలేనని అధికారులు ఎవరు ఉన్నా గ్రామం నాది అని స్వచ్ఛందంగా యువ నాయకుని ముందు నిలబెట్టుకున్నాము. ఎందుకంటే మా గ్రామం అభివృద్ధి దశలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విద్యార్థులు విద్యా విషయంలో గ్రామానికి రావాల్సిన నిధులు ఈ విషయంలో ఎనలేని కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి దశలో నడిపిస్తానని ఆయన అన్నారు. గ్రామ ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుంది. ఈ ప్రచార



కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. జిల్లాలోని నెంబర్వన్ గా పేరు నిలవాలని గ్రామ ప్రజలు యువకులు అఖండ మెజార్టీతో గెలవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

## రాజేంద్రప్రసాద్ మానవతా సేవలు వెలకట్టలేనివి: ప్రత్తిపాటి

**- సీసీఎల్ వ్యవస్థాపకులు పట్టణంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి రూ.15 లక్షల విరాళమందించి తన ఉదారత చాటుకున్నారు**

**- మాజీమంత్రి ప్రత్తిపాటితో సమావేశమైన సీసీఎల్ సంస్థ వ్యవస్థాపకులు చల్లా రాజేంద్రప్రసాద్**

చిలకలూరిపేట, డిసెంబర్ 8 : సీసీఎల్ ప్రొడక్ట్స్ వ్యవస్థాపకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న మానవతాసేవలు వెలకట్టలేనివని, వారి సహకారంతో పేదల జీవితాలు వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దిగ్గజ వ్యాపారవేత్త, సామాజిక సేవా తత్పరులు చల్లా రాజేంద్రప్రసాద్ .. తనను కలిసిన సందర్భంగా ప్రత్తిపాటి ఆయన్ని ఘనంగా సన్మానించారు. స్థానిక నివాసంలో ప్రత్తిపాటితో సమావేశమైన రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి.. ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. పేట ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ఏర్పాటు, నిర్వహణలో రాజేంద్రప్రసాద్ తనవంతు చేయూత అందించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సతీమణి భువనేశ్వరి చేతులమీదుగా గతంలో ప్రారంభమైన తాగునీటి పథకం కోసం రూ.15లక్షల విరాళం అందించడం ద్వారా రాజేంద్రప్రసాద్ తన సేవా తత్పరతను చాటుకున్నారని, ఆయన దాతృత్వంతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. రాజేంద్రప్రసాద్ మాదిరే ఉన్నతస్థానాల్లోని ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాల్ని పేదల జీవితాల్లో వెలుగులు నింపే మహోన్నతులుగా మార్చాలనే సదాశయంతోనే



ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4కు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ (సీఎస్ఆర్) లో భాగంగా సంపన్నులు తమ సంపాదనలో ఎంతోకొంత పేదల అభ్యున్నతికి వినియోగించి, సమాజ ప్రగతికి తోడ్పాటు అందించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధిలో సంసన్నుల భాగస్వామ్యంతో.. ఉత్తమ ఫలితాలు : ప్రత్తిపాటి

**-పేదల అభ్యున్నతితో పాటు. అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలి.**

**- ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు, కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట, డిసెంబర్ 8

ప్రభుత్వం.. ప్రజలు.. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని , పేదల జీవితాల్ని నిలబెట్ట డంతో పాటు. సమాజ నిర్మాణంలోనూ వారు తమదైన ముద్ర వేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో కీ.శే.పమిడి శేషమ్మ వర్ధంతి సందర్భంగా ప్రముఖ వైద్యురాలు శ్రీమతి కందిమళ్ల జయమ్మ సహకారంతో మురికిపూడి గ్రామ ఆశ్రమంలో సోమవారం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆర్గనైజేషన్ సభ్యులు.. కూటమినాయకులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఒయాసిస్ ఆధ్వర్యంలో 3 ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రహరీ గోడను పరిశీలించిన ప్రత్తిపాటి తర్వాత సభను ఉద్దేశించి ప్రసంగించారు.



పేదల సంక్షేమంతో పాటు.. సమాజాభివృద్ధిలోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని, అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రికైన పీ-4 పథకానికి సార్థకత చేకూరుతుందని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గం నుంచి దేశ, విదేశాల్లో స్థిరపడిన వారిని సంప్రదించి, వారి భాగస్వామ్యంతో గ్రామాల రూపు రేఖలు మార్చేదిశగా కూటమిశ్రేణులు కార్యాచరణ రూపొందించాలన్నారు. మన ఆలోచనలు..ఆచరణల్లో చిత్తశుద్ధి ఉంటే దాతలు



కచ్చితంగా చేయూత అందిస్తారని, వారిని ఆ దిశగా ఒప్పించడమే ప్రధానమని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఒయాసిస్ అధ్యక్షురాలు కందిమల్ల జయమ్మ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీర రెడ్డి, గట్టినేని రమేష్ , కరణం విజయ, దండా గోపి, కందిమల్ల నారాయణ మూర్తి, పి. రమాదేవి, కోలా విజయ లక్ష్మీ, ఒయాసిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్వతంత్రుల జోరు!

అంచనాలు తలకిందులు సాధారణంగా పార్టీ అభ్యర్థులకే ఎక్కువ వనరులు, మద్దతు ఉంటుందని భావిస్తారు. కానీ, ఈసారి ఎన్నికల్లో అనేక గ్రామాల్లో స్వతంత్రులు తమ వ్యక్తిగత పలుకుబడి, ప్రజాదరణ, స్థానిక సమస్యలపై వారికి ఉన్న పట్టుతో పార్టీల అంచనాలను తలకిందులు చేస్తున్నారు.స్వతంత్రులు కేవలం ఇంటింటి ప్రచారానికే పరిమితం కావడం లేదు. పార్టీ అభ్యర్థులు నిర్వహించే విధంగానే, భారీ ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఖర్చుకు వెనకడుగు లేదు నిధులు, ఖర్చు విషయంలో ఈ స్వతంత్ర అభ్యర్థులు ఏమాత్రం వెనకాడటం లేదు. తాము గెలుస్తామనే ధీమాతో, ప్రజల మద్దతు ఉందనే నమ్మకంతో ప్రచారానికి లక్షల్లో ఖర్చు పెట్టడానికి సిద్ధపడుతున్నారు. పోలింగ్ సామగ్రి, వాహనాలు, వాలంటీర్ల నిర్వహణకు పెద్ద మొత్తంలో వెచ్చిస్తున్నట్లు సమాచారం. వందల మందితో ప్రచారం చాలా చోట్ల, స్వతంత్ర అభ్యర్థులు తమకు మద్దతిచ్చే వందల మంది కార్యకర్తలు, అభిమానులు, యువతతో కలిసి గ్రామాన్ని చుట్టివస్తున్నారు. డప్పులు, మైకులు, నినాదాలతో కూడిన ఈ ర్యాలీలు గ్రామాన్ని హోరెత్తిస్తున్నాయి. ఈ భారీ ప్రచార తీరు పార్టీల అభ్యర్థులకు సైతం గట్టి సవాల్ విసురుతోంది. ముఖ్యంగా యువత ఈ స్వతంత్రుల వైపు మొగ్గు చూపుతుండడం విశేషం.ప్రజలు కూడా పార్టీలకు అతీతంగా, వ్యక్తిగతంగా మంచి పనులు చేసే అవకాశం ఉన్న అభ్యర్థులను ఎన్నుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు గ్రామంలో చర్చ జరుగుతోంది. ఈ పరిణామం ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

## వ్యర్థాలను శక్తిగా మార్చుతున్న మోడల్ దేశానికి ఆదర్శం

ఈ ప్రాజెక్టులు దేశంలోనే అత్యాధునిక సాంకేతికతతో పనిచేస్తూ, జిహెచ్ఎంసీను పచ్చ శక్తి ఉత్పత్తిలో కీలక సంస్థగా నిలబెట్టాయి. దీంతో పాటు, వేస్ట్ టు ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచే లక్ష్యంతో జిహెచ్ఎంసీ కొత్త ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ చర్యలు అమల్లోకి వస్తే నగరంలో ల్యాండ్‌ఫిల్స్ తగ్గి, గాలి నాణ్యత మెరుగై, నగరం మరింత ఆరోగ్యకరమైన ప్రకృతి వాతావరణం పొందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శుభ్రమైన శక్తి ఉత్పత్తి పెరగడంతో హైదరాబాద్ ఎనర్జీ ఇకోసిస్టమ్ బలోపేతం అవుతుందని, నగరం నెట్ జీరో అర్బన్ లీడర్‌గా ఎదగడానికి ఇది అత్యవసరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర రాజధాని హరిత ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేస్తున్న ప్రస్తుత సందర్భంలో, వేస్ట్ టు ఎనర్జీ మోడల్ పెద్ద అవకాశాలను తెప్పిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. పరిశ్రమ, సాంకేతిక రంగాల్లో సుస్థిర పరిష్కారాలను ప్రోత్సహించే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు ఇది బలమైన మద్దతుగా నిలుస్తోంది. "శుభ్రమైన నగరం, పచ్చ ఆర్థిక వ్యవస్థ, శక్తివంతమైన తెలంగాణ" అనే దృక్పథంతో చేపట్టుతున్న ఈ ప్రణాళికలు, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా చూచబడుతున్నాయి.

## ఎమ్మెల్యే సీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 8**


శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన మంజూరైన 30 మంది లబ్ధిదారులకు 30,03,480 ముప్పై లక్షల మూడు వేల నాలుగు వందల ఎనభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెక్కుల రూపేణా పిఎసి చైర్మన్ అందచేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు 30 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని . పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్,కాజా, ఖాసీం, లియకత్,శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ మహ్మదాబాద్ గ్రామం నుండి బి ఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

జుక్కల్ ఆర్ సి, డిసెంబర్ 8 ( ):

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో భారీ చేరికలు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని మహ్మదాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే ఆధ్వర్యంలో సోమవారం రోజున గ్రామంలో భారీ స్థాయిలో చేరికలు చోటుచేసుకున్నాయి.ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు హన్మంత్ షిండే నాయకత్వంపై విశ్వాసం ఉంచి, అభివృద్ధి మార్గంలో భాగస్వామ్యం అవ్వాలని సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పించుకొని చేరికయ్యారు.హన్మంత్ షిండే గారు మాట్లాడుతూ ప్రజల ఆశయాలు నెరవేర్చే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేఅభివృద్ధి కోసం పనిచేసే నాయకత్వమే ప్రజలకు కావాలి. జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరుతున్నామని తెలిపారు. చేరికల సందర్భంగా గ్రామంలో జోష్, ఉత్సాహం నెలకొంది. నూతనంగా చేరిన కార్యకర్తలు షిండే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ"జుక్కల్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ గెలవాలి%ొ% ముందుకు సాగాలి" అనే నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామస్తులు, యువకులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12వ వార్డ్ నెంబర్ గా నువ్వా నేనా పోటీకి సై అంటూ సై




జుక్కల్ ఆర్ సి, డిసెంబర్ 8

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో 12వ వార్డుకు ఇద్దరు వార్డ్ నెంబర్లు నిలబడ్డారు. ఒకటి బి ఆర్ఎస్ పార్టీ నుండి మరొకటి కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు కూడా సింహంలా తిరుగుతూ పోటీలో నువ్వా నేనా సై అంటూ సై అన్నట్లుగా జోరుగా నడుస్తున్న ప్రచారం నడుస్తుంది.

# గ్రామ ప్రజలు నమ్మకంతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

**ఉప్పరిగూడ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బోసుపల్లి సంతోష వీరేష్ కుమార్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే ఉప్పరిగూడ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా నేను పని చేస్తానని ఉప్పరిగూడ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బోసుపల్లి సంతోష వీరేష్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బోసుపల్లి సంతోష వీరేష్ కుమార్ ఎన్నికల బరిలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊరంతా నాకు సహకరించి గెలిపించండి నేను ఊరి అభివృద్ధికి పని చేస్తాను అన్నారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికలలో ఉప్పరిగూడ గ్రామ సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే గ్రామానికి అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. గ్రామంలో సమస్య ఏదైనా అందరికీ అందుబాటులో ఉంటూ చేదోడు వాదోడుగా ఉంటానన్నారు.

**తెలంగాణ మలిదశ ఉద్యమ నేతగా మంచి గుర్తింపు.**

మొదట కమ్యూనిస్టు నేతగా ఎదిగి తెలుగుదేశం పార్టీలో చేరి అటు నుండి తెలంగాణ ఉద్యమం వైపు అడుగులు పెట్టి రాష్ట్రంలో మలిదశ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు, అరెస్టులు, ధర్నాలు చేసి రాష్ట్రస్థాయిలో కీలక పాత్ర వహించారు. 1995 నుండి సర్పంచ్ గా, జడ్పిటిసిగా, ఎంపీటీసీగా పోటీచేసి త్రుటిలో ఓటమి చెందారు. ఇప్పటివరకు ఉప్పరిగూడ గ్రామంలో 105 రేషన్ కార్డులు, 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉప్పరిగూడ గ్రామ సర్పంచిగా ఎస్సి మహిళ రిజర్వు కావడంతో తన సతీమణి సంతోషను సర్పంచ్ గా నామినేషన్ వేయించారు. కాంగ్రెస్ పార్టీ సహకారంతో ఈసారి ఎలాగైనా గెలుపు కైవసం చేసుకునేందుకు కృషి



చేస్తున్నారు.

**గ్రామంలోని ప్రధాన సమస్యలపై దృష్టి.**

సర్పంచ్ గా తాను గెలిచిన వెంటనే ముఖ్యంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, మిషన్ భగీరథ పనుల వల్ల గ్రామంలోని సిసి రోడ్లు అన్నీ అద్వానంగా మారాయని వాటిని వెంటనే బాగుపరచాలి, ఉప్పరిగూడ నుండి మంగళ్ పల్లి వరకు బ్యూటీ రోడ్డు నిర్మాణం, ఉప్పరిగూడ గేటు వద్ద గతంలో చెరువు అలుగు వల్ల గ్రామంలోకి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దీనితో గ్రామస్తులు మంగళ్ పల్లి నుండి తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడ్డాయి ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి..

**-అవినీతి రహిత పాలను అందిస్తాం..**

**-పెద్ద శంకరంపేట ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేల ప్రణాళిక..**

**-పేట లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి దామోదర సానుకూలత..**

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి..**



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
నారాయణఖేడ్ నియోజకవర్గం లో అతిపెద్ద గ్రామ పంచాయతీ పెద్ద శంకరంపేట అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. సోమవారం పెద్ద శంకరంపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆసూరి చంద్ర మురళీ పంతులు నివాసంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. మేజర్ గ్రామపంచాయతీ అయిన పెద్ద శంకరంపేట సర్పంచ్ అభ్యర్థి ఆ సూరి చంద్ర మురళి పంతులకు మద్దతుగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. గత పదేళ్లుగా పెద్ద శంకరంపేట మేజర్ గ్రామ పంచాయతీలో ఫేక్ రసీదు పుస్తకాలు తయారు చేసి బిల్లులను నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని విమర్శించారు.. పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీలో అవినీతి రహిత పాలన అందించేందుకు ఎమ్మెల్యేగా నేను బాధ్యత తీసుకుంటానని అన్నారు.. గ్రామంలో డ్రైనేజీలు నిర్మాణం, సిసి రోడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు_న్నామని అన్నారు. ఎస్ జి ఎఫ్ నిధుల ద్వారా మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యలు కృషి చేశామని తెలిపారు.. ప్రధాన ఎన్నికల హామీగా పేర్కొన్న పెద్ద శంకరంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ఇప్పటికే వివరించామని తెలిపారు.. మండలంలో ప్రజల ఆరోగ్య అవసరాలను దృశ్య 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రతిపాదన పై మాత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.. ఆస్పత్రి ఏర్పాటుకు కావలసిన చర్యలు త్వరలో జరుగుతాయని వెల్లడించారు.. పెద్ద శంకరంపేట లైబ్రరీ నిర్మాణానికి 20 లక్షల ప్రణాళిక సిద్ధం చేశామని కాంపౌండ్ వాల్,మిని వాటర్ ట్యాంక్, టాయిలెట్స్ మరమ్మతులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.. మండలంలో విద్యుత్ సమస్యల నివారణకు ప్రత్యేక నిధుల ద్వారా 65 లక్షలు మంజూరు చేయించామని పెద్ద శంకరంపేట కేంద్రంలో నేషనల్ హైవే పై ఇరిగేషన్ బంగ్లా నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలతో జీవ దశలో ఫైల్ ఉన్నట్లు వెల్లడించారు.. మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించే బాధ్యత మాపై ఉందని తెలిపారు.. గ్రామంలో వివిధ కుల సంఘాల కమ్యూనిటీ భవనాల నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంతంలో వలసల నివారణకు ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు కోసం పరిశ్రమల యజమానులతో మాట్లాడటం కూడా జరిగిందన్నారు.. ఈ ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు దాదాపు 5,000 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక విజన్ తో ముందుకు సాగుతున్నామని పెద్ద శంకరంపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కూడా ప్రణాళిక రూపొందిస్తూ పనులు చేస్తున్నామన్నారు.. కాంటాక్ట్ పనులు ఎవరు చేసినా నాణ్యత ఉండేలా చేయాలని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని వివరించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి అసురీ చంద్ర మురళీ, మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి, రాయిని మధుసూదన్, దానం పల్లి నారా గౌడ్, విగ్రహం వేణుగోపాల్ గౌడ్, దాచే సంగమేశ్వర్, రాజేందర్ గౌడ్, సుభాష్ గౌడ్, పల్లెబోయిన పున్నయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## 39వ శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవ ఆహ్వానం పోస్టర్ రిలీజ్...

అక్షర విజేత దేవరకొండ రూరల్
దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో 39వ మండల పూజ మహోత్సవ ఆహ్వానము పోస్టరు రిలీజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురుస్వామి మరియు అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు పేడంకర్ నాగేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ 39వ మహా మండల పూజ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 15-12-2025 సోమవారం 11 గంటలకు స్వామివారి అభిషేకము 16-12-2025 మంగళవారము ఉదయం 9 గంటలకు కుంకుమార్చన సాయంత్రం 4 గంటలకు స్వామివారి ఊరేగింపు మరియు 17- 12- 2025. బుధవారము సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది కావున దేవరకొండ నియోజకవర్గం లోని ప్రజలు మరియు దేవరకొండ పట్టణంలో ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మరియు ఈ సంవత్సరం అభిషేకము మరియు మహా పడిపూజ దాత శ్రీ జల్ల రోహిత్ ,కన్నె స్వామి వేలం పాటల్లో దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ సభ్యులు కొత్త సుబ్బారావు, పులిజాల సన్నీ, గురు స్వాములు నక్క వెంకటేశ్వర్లు క్లబ్, అర్థం రమేష్, నారాయణదాసు చండీశ్వర్, జల్దా భాస్కర్, నర్రా తిరుపతయ్య, రేవల్లి వెంకటయ్య, లకుమారపు మల్లయ్య, పెండకర్ జయంతి, పున్న శైలజ, లింగంపల్లి యాదయ్య, ఆలయ సూపర్ వైజర్ గంజి శ్రీనివాసులు తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు



## పాఠశాల చిన్నారులకు మాక్ పోలింగ్...





అక్షరవిజేత మామడ:
మండలం లోని కేరళ ఇంగ్లీష్ మీడియం లో సోమవారం రోజున చిన్నారులకు మాక్ పోలింగ్ (నమూనా ఎలక్షన్) నిర్వహించడం జరిగింది.ఎన్నికల నిర్వహణ,పోలింగ్, బ్యాలెట్ బాక్స్ ఓటింగ్ విధానం, కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారుపోలింగ్ బూత్ లో ఉండే విధంగా వాతావరణం కల్పించి ఓటింగ్ నిర్వహించారు.అలాగే భవిష్యత్తులో ఓటుని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలని స్కూల్ శంకర్ ప్రిన్సిపాల్ పిల్లలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయడం జరిగింది. ఇందులో కేరళ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ శంకర్, టీచర్లు దీపిక, ఆర్య, బాబా, ప్రణిత, లక్ష్మి, హరిత, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## హరీష్ రావు ను కలిసిన నరసన్నపేట గ్రామ సర్పంచ్ బాల్ నరసయ్య.

**బాల్ నరసయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు.**





అక్షర విజేత గజ్వేల్ :
బిఆర్ఎస్ పార్టీ తరఫున ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోబడిన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం నరసన్న పేట గ్రామ సర్పంచ్ బాల్ నరసయ్య,వార్డ్ సభ్యుడు గిలక నరేష్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కార్పొరేటర్ గుల్యారి అంజన్న,తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు, బాల్ నరసయ్య ను శాలువాతో సత్కరించి స్వీట్స్ తినిపించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు, బాల్ నారస్సయ్య తో మాట్లాడుతూ మీ పై నమ్మకంతో గెలిపించినా వార్డు సభ్యులకు గ్రామస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధి దిశగా శాయ శక్తుల కృషి చేయాలని తెలిపారు. ఈ ఎన్నికతో దత్తత గ్రామాలకు మరింత బాధ్యత పెరిగిందని ఆ బాధ్యతను అలాగే అనుసరిస్తూ అందరితో కలిసి మెలిసి ప్రవర్తించాలనీ పలు సూచనలు చేశారు

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా

**-నాయకుడిలా కాదు గ్రామ సేవకుడిగా పనిచేస్తా**

**-సర్పంచ్ అభ్యర్థి లింగని మల్లేష్**



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లింగని మల్లేష్ పోటీలో ఉన్నారు.వారు సోమవారం నాడు చేబర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ లేడీస్ పర్సు గుర్తు పై ఓటు వేయాలని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఎల్లపుడు గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని,ప్రజా సమస్యల పట్ల అనుభవం,పనిచేసే తత్వం,సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని,అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను అన్నింటిని పూర్తి చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు అందరూ పార్టీలకు అతీతంగా,ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్స్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని యువతకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.

## బీఎస్పీ బ్యానర్ దొంగలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**-బి.ఎస్.పి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మంద రాజు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తేదీ 6 డిసెంబర్ 2025న అంబేద్కర్ చౌరస్తాలో బి.ఎస్.పి పార్టీ తరపున బ్యానర్ కట్టి ఘనంగా నివాళులు అర్పించారు. మరుసటి రోజు 7 డిసెంబర్ 2025న చూడగా బ్యానర్ కనిపించలేదు అని ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఆ చౌరస్తాలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి బ్యానర్ దొంగలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావడం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు చెరుకూరి కరుణాకర్, అసెంబ్లీ కార్యదర్శి కొండ్రు రఘుపతి, మేడిపల్లి మహేష్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో అలసత్వానికి తావు కల్పించకూడదు

## -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను జాగరూకతతో నిర్వహించాలని, ఏ దశలోనూ అలసత్వానికి తావు కల్పించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. మొదటి, రెండవ, మూడవ విడత ఎన్నికలలో చేపట్టాల్సి ఉన్న వివిధ ప్రక్రియలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. అన్ని దశలలోనూ పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై ఒక్కో అంశం వారీగా కలెక్టర్ అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఇదివరకు కూడా ఎన్నికల విధులు నిర్వర్తించాం కదా అనే భావనతో ప్రస్తుత ఎన్నికల విధులను తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. మూడవ విడత ఎన్నికలకు సంబంధించి ఈ నెల 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుందని, తదనంతరం వెంటనే సర్పంచ్, వార్డు స్థానాలకు బరిలో ఉన్న అభ్యర్థులతో కూడిన బ్యాలెట్ పత్రాలను ముద్రించేలా జాగ్రత్త వివరాలు పంపాలని ఆదేశించారు. నిర్దేశిత గడువు లోపు ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చూడాలన్నారు. మొదటి విడతగా ఈ నెల 11న పోలింగ్ జరిగే మండలాల్లో ఫోటోలతో కూడిన ఓటరు స్లిప్పులు పక్కాగా పంపిణీ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పక్కాగా నిబంధనలు పాటించాలని అన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందే ఉదయం 8 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని, పోలింగ్ బృందంలోని అధికారులు, సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదా అన్నది చూసుకోవాలని, పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని సక్రమంగానే అందించారా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని పకాగా నిర్ధారణ చేసుకున్న తరువాతే వెల్లడించాలని, తొందరపాటు వల్ల తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటింగ్ జరిగేలా సీక్రెట్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ ముగిసిన మీదట ఓట్ల లెక్కింపు కోసం ముందుగానే అన్ని ఏర్పాట్లను నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని, తాగునీరు, టాయిలెట్, విద్యుత్ వసతి, ఫ్యాన్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. పోలింగ్ నిర్వహణ






కోసం అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, ఇతర ఫర్నీచర్ సమకూర్చుకున్నారా అన్నది పరిశీలించాలని, ర్యాంపు సరిగా ఉండేలా, వీల్ చైర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా అన్నది గమనించాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ట్రాఫిక్ కు ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం

## హుస్నాబాద్ పట్టణంలో త్వరలో తగ్గనున్న ట్రాఫిక్ కష్టాలు

అక్షర విజేత:హుస్నాబాద్:

కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ పట్టణంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని తగ్గించి,వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయడమైనదన్నారు

ఈ ప్రతిపాదనల్లో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్,సిద్దిపేట టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఎస్ఐ నీరేశ్ పట్టణంలోని పలు రద్దీ ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.సోమవారం జరిగిన ఈ పర్యవేక్షణలో హుస్నాబాద్ ఏసీపీ సదానంద్ తో పాటు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. శుక్రవారం సంత, పశువుల మార్కెట్ వంటి వాటి కారణంగా రద్దీ అధికంగా ఉండే మల్లెచెట్టు చౌరస్తా ప్రాంతాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యంగా అంబేద్కర్





చౌరస్తా అక్కన్నపేట రోడ్డు కూడళ్ల వద్ద తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను సజావుగా, నిరాటంకంగా నడిపించడానికి తక్షణ చర్యలు అవసరమని ఈ సందర్భంగా నిర్ణయించారు.దీనిని దృష్టిలో ఉంచుకుని, కొత్తగా ఏర్పాటు చేయబోయే ట్రాఫిక్ పోస్ట్ కోసం ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తో పాటు ఆరుగురు పోలీస్ కానిస్టేబుళు అవసరమని ఏసీపీ ట్రాఫిక్ తన నివేదికలో ప్రతిపాదించారు. అంతేకాక, ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది కోసం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఒక ప్రత్యేక గదిని కేటాయించడానికి ఇప్పటికే ఏర్పాట్లు చేశామన్నారు.ఈ ప్రతిపాదనలను ఉన్నతాధికారుల పరిశీలన కోసం త్వరలో పంపనున్నారు. ప్రతిపాదనలకు ఆమోదం లభించిన వెంటనే ఈ ట్రాఫిక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి,హుస్నాబాద్ పట్టణవాసులకు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణ సేవలను అందించడం జరుగుతుందన్నారు.

# ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు

### నేటితో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ముగింపు

### సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు - మర్కూక్ ఎస్ఐ దామోదర్



అక్షర విజేత గజ్వేల్:
నేడు సాయంత్రం ఐదు గంటల తర్వాత మండలంలో ఎలాంటి ప్రచారాలు, సమావేశాలు నిర్వహించకూడదని మండల ప్రజలకు ఎస్సై దామోదర్ తెలియజేశారు. రాష్ట్రంలో మొదటి విడతలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రచారం ముగింపు దశకు చేరుకున్న సందర్భంగా సర్పంచ్ మరియు వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నేడు సాయంత్రం ఐదు గంటల తర్వాత ఎలాంటి ప్రచారాలు నిర్వహించకూడదని మర్కూక్ ఎస్ఐ దామోదర్ మీడియా ముఖంగా అభ్యర్థులకు మండల ప్రజలకు తెలియజేశారు. నేటి నుండి 11వ తేదీ వరకు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు లేదా ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు.గ్రామాలలో ర్యాలీలు, డోర్ టు డోర్ క్యాంపెనింగ్ సభలు సమావేశాలు, బైక్ ర్యాలీలు,మైక్ పర్మిషన్ వంటివి ముగించవలనని తెలిపారు. ఎవరైనా చట్టవీరుద్దంగా అభ్యర్థి తరపున ప్రచారం చేసిన, మద్యం ఇతర బహుమతులను పంచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దామోదర్ హెచ్చరించారు.

# పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ మెటీరియల్‌ను పరిశీలించిన అబ్జర్వర్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సోమవారం ఆయా మండలాల్లో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడత పోలింగ్ జరుగనున్న నవీపేట, రెంజల్, ఎడపల్లి మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని పరిశీలించారు. అదేవిధంగా పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. నవీపేట్ లో ఎఫ్.ఎస్.టీ బృందం పనితీరును తనిఖీ చేశారు. నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘా కొనసాగించాలని సూచించారు. అబ్జర్వర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



# ఎమ్మెల్యేగా రెండేళ్లలో నగరాభివృద్ధి

## 130 కోట్ల అభివృద్ధి పనులు చేశా

### - ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి అర్బన్ నియోజకవర్గంలో రెండేళ్ల కాలంలో రూ. 130 కోట్ల అభివృద్ధి పనులు చేశానని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యేగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన సోమవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని దేవుళ్ళపై ఒట్టేసి మాటతప్పిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలేల పరిస్థితి ఘోరంగా తయారైందని, కనీసం అధికార పార్టీ ఎమ్మెల్యేలకు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తుందని మండిపడ్డారు. నగరంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు 650 లేఖలు ఇచ్చానని, ఇప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో నగరంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలేక పోయారని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ప్రజావాణికి 24 ఫిర్యాదులు

### -ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణిలో 24 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం

## తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్.

### -ఒక ఆటో, 19 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎలక్షన్ కోడ్ డ్యూటీలో భాగంగా యాచారం పోలీసులు మాల్ గ్రామంలో మంతన్ గౌరెల్లి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా భాను తండా గ్రామానికి చెందిన జరుపుల హరికిషన్ తండ్రి బాలు (32 సంవత్సరాలు) మాల్ గ్రామంలోని రేణుకా యెల్లమ్మ వైన్స్ నుండి 19 లీటర్ ల మద్యం ను కొనుగోలు చేసి తన ఆటోలో భాను తండా గ్రామానికి అక్రమంగా తరలిస్తుండగా యాచారం పోలీసుకు చిక్కాడు. పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 19 లీటర్ మద్యం, మద్యం తరలించుటకు వాడిన ఒక ఆటోను స్వాదీన పర్చుకుని, అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి జరుపుల హరికిషన్, రేణుకా యెల్లమ్మ వైన్స్ యాజమాన్యం పై యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఆంధ్రప్రదేశ్‌లో విమానాశ్రయాల ఉపాధి సామర్థ్యంపై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు యాదవ్.

కావలి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన విమానాశ్రయాలు మరియు రాబోయే కొత్త విమానాశ్రయ ప్రాజెక్టులు సృష్టించే ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలపై వివరాలు తెలియజేయాలని కోరుతూ రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు యాదవ్ ఈ రోజు రాజ్యసభలో ప్రశ్నించారు.కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహొల్ దేశవ్యాప్తంగా విమానాశ్రయాలు ఆర్థిక కార్యకలాపాల కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయని, వీటి వల్ల రాష్ట్రాల్లో పర్యాటకం, పెట్టుబడులు,వ్యాపార రవాణా, భూవిలువలు పెరగడంతో పాటు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.
అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (%×జూూా%) అధ్యయనాన్ని ప్రస్తావిస్తూ, ఎయిర్ కనెక్టివిటీకి 3.25 ఆర్థిక మల్టీప్లయర్,6.1 ఉపాధి మల్టీప్లయర్ ఉన్నట్లు పేర్కొన్నారు.అంటే,ఒక ప్రాంతంలో విమానాశ్రయం అభివృద్ధి జరిగితే ఆ ప్రాంత ఆర్థిక వ్యవస్థలో మూడు రెట్లు పైగా పురోగతి,అలాగే ఆరు రెట్లు పైగా ఉపాధి సృష్టి సంభవిస్తుందని తెలిపారు. అయితే, రాష్ట్రాల వారీగా ప్రత్యేకంగా ఉపాధి అంచనాలు లేదా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మంత్రిత్వ శాఖ వద్ద లేవని ప్రకటించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా విమానయాన నైపుణ్యాలపై శిక్షణా భాగస్వామ్యాలు లేదా కేంద్ర ప్రాయోజిత ప్రత్యేక కార్యక్రమాలు లేవని కూడా సమాధానంలో స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు యాదవ్ గారు మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న విమానాశ్రయాల సంఖ్య రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాల పెరుగుదలకు ఎంతో




ఉపయుక్తమవుతోంది.%×జూూా% మల్టీప్లయర్‌ల ప్రకారం విమానాశ్రయ ప్రాజెక్టులు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో వేగంగా ఉపాధి సృష్టించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో స్థానిక యువతకు స్కిల్ ట్రైనింగ్ కల్పించడం అత్యంత కీలకం" అని పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో MSME క్లస్టర్ అభివృద్ధి ప్రాజెక్టులపై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు యాదవ్



కావలి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల(%మీావీజు%) క్లస్టర్ అభివృద్ధి ప్రాజెక్టుల అమలు స్థితి, మొత్తం ప్రాజెక్టుల విలువ,పూర్తైన ప్రాజెక్టులు, అమల్లో ఉన్నకార్యక్రమాలుమరియు ఉపాధి సృష్టి అంచనాలపై రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు యాదవ్ ఈ రోజు రాజ్యసభలో ప్రశ్నించారు.ఈ ప్రశ్నకు కేంద్ర %మీావీజు% శాఖ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం11%మీావీజు% క్లస్టర్ ప్రాజెక్టులు మంజూరయ్యాయి అని,వీటిలో4 ప్రాజెక్టులు పూర్తయ్యాయని మరియు7ప్రాజెక్టులు ప్రస్తుతం అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ రూ.159.78 కోట్లుఅని వెల్లడించారు. అదేవిధంగా,రాష్ట్రంలోని ఈ %మీావీజు% క్లస్టర్ల ద్వారా 12,587 ప్రత్యక్ష ఉపాధి, 49,297 పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అంచనా వేశారు.ప్రస్తుతం అమలు పూర్తిచేసిన ప్రాజెక్టుల్లో మచిలీపట్నం ఇమిటేషన్ జ్యువెలరీ క్లస్టర్, విజయవాడ గోల్డ్ ఆర్నమెంట్ క్లస్టర్, ఈస్ట్ గోదావరి జిల్లాలో పల్సెస్ %�డ% పల్సెస్ ప్రొడక్ట్స్ క్లస్టర్, కాకినాడ ప్రింటింగ్ క్లస్టర్ ఉన్నాయి. అమల్లో ఉన్న ప్రాజెక్టులలో జగయ్యపేట గోల్డ్ ఆర్నమెంట్ క్లస్టర్, రాజమండ్రి ఫర్నిచర్ తయారీ క్లస్టర్, నెల్లూరు అల్లిన వస్తువులు %�డ% రెడీమేడ్ గార్మెంట్స్ క్లస్టర్, తిరుపతి ప్రింటింగ్ క్లస్టర్, శ్రీకాకుళం ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్, యలమంచిలి కొబ్బరి క్లస్టర్ మరియు మంగళగిరి గోల్డ్ ఆర్నమెంట్స్ క్లస్టర్ ఉన్నాయి. ఈ క్లస్టర్లు పరిశ్రమలకు అవసరమైన %జశీఎఎశీఅ ఖీఒఎఱశ్రీఱఎ జవత్‌తీవం (జఖీజం%) ఏర్పాటుతో, స్థానిక %మీావీజు% రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా శ్రీ బీద మస్తాన్ రావుయాదవ్ ,%మీావీజు% క్లస్టర్లు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధికి కీలకమైన ముందడుగు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి విస్తృతమైన క్లస్టర్ ప్రాజెక్టులను మంజూరు చేయడం ఎంతో ప్రశంసనీయం.ముఖ్యంగా నెల్లూరు,గోదావరి జిల్లాలు,శ్రీకాకుళం,కృష్ణా జిల్లాల్లో అమలవుతున్నఈ ప్రాజెక్టులు యువతకువేలాదిఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించనున్నాయి. క్లస్టర్ల ఏర్పాటుతో ప్రతి ప్రాంతంలో పరిశ్రమల సామర్థ్యం పెరిగి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుంది" అని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి - జిల్లా కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం ఒంగోలు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. ఇందులో ఎలాంటి అలస్వతం ఉండరాదన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచుకుండా అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు మానిటర్ చేస్తూ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 352 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# మనసున్న నాయకుడు మార్గాని

కడియం,
కుల,మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందించడంలో మనసున్న నాయకుడు మార్గాని సత్యనారాయణ అని లూథరన్ చర్చ్ సి ఆర్ వీరవల్లి నవీన్ కుమార్ అన్నారు. కడియం మండలం కడియపులంక గ్రామ సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి సి ఆర్ వీరవల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో లూథరన్ చర్చ్ పెద్దలు ఏపీఐఐసీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మార్గాన్ని సత్యనారాయణ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏపీఐఐసీ డైరెక్టర్ గా ఆయన్ని నియమించడం ఎంతో ఆనందదాయకమన్నారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ చర్చి నిర్మాణంలో ఆయన అందించిన సహాయ సహకారాలు మర్చిపోలేమన్నారు. అనంతరం మార్గాన్ని మాట్లాడుతూ లూథరన్ చర్చితో ఉన్న అనుబంధం ఎప్పటికీ అలాగే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డెలికెట్ కొప్పుల విజయ్ కుమార్, కస్సే చిన్న రాంబాబు, పరమళ్ళ యోహాను, యడ్ల యోహాను, జక్కల శ్రీను, కొల్లి కిషోర్, కత్తుల రమేష్,సంఘ పెద్దలు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బాల సదన్ లో నమోదు చేసుకున్న అనాధ బాలికలకు హెల్త్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు,
ప్రకాశం జిల్లాలోని ఒంగోలు మరియు గిద్దలూరులో గల బాల సదన్ లలో నమోదుచేసుకున్న అనాధ బాలికలకు అమృత హెల్త్ స్కీం ద్వారా ప్రైవేట్ ఎన్టీఆర్ వైద్యసేవ కలిగిన నెట్వర్క్ హాస్పిటల్స్ నందు ఉచితంగా వైద్యసేవలు పొందడానికి తగిన హెల్త్ కార్డులను సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా అందచేశారు. బాల సదన్ నిర్వాహకులు ఈ బాలికలలో ఏదయినా అనారోగ్య సమస్యలు గుర్తుంచినట్లయితే వెంటనే ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్స్ నందు చూపించి తగిన వైద్యం ఉచితంగా పొందవలసిందిగా
జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ హేమంత్, ఐ సి డి ఎస్ పీడీ సువర్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ కుమార్, బాలసదన్ నిర్వాహకులు , బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# కడియపులంక నుండి సింహాచలం సంపెంగ చెట్లు.

కడియం
కడియం మండలం కడియపులంకలో గల ప్రముఖ దుర్గా నర్సరీ రైతు పెద్దిరెడ్డి శ్రీనివాసు సింహాచలం దేవస్థానానికి ఎంతో విలువైన సంపంగి చెట్లును సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ దేవస్థానానికి విరాళంగా అందజేశారు. హుద్ హుద్ తుఫానులో నేలకొరిగిన సంపంగి చెట్ల స్థానంలో మరలా వీటిని నాటనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ ఎంప్లాయిస్ అధ్యక్షులు సింహాచలం దేవస్థానం సూపరిండెంట్ హరికృష్ణ తెలియజేశారు. గత సంవత్సరం కూడా సంపంగి చెట్లను పంపించారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, గెడ్డం ఆదినారాయణ, పెద్దిరెడ్డి శ్రీనివాసు, చల్లా దుర్గారావు, బాదం పెద్దకాపు తదితర రైతులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కనిగిరి ఇంచార్జ్ దద్దాలనారాయణ...



కనిగిరి టౌన్,
వైద్య కళాశాలలను ప్రవేట్ పరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని కనిగిరి వైఎస్ ఆర్ సిపి ఇంచార్జ్ డా!! దద్దాల.
సోమవారం ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశం రిజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో కనిగిరి వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి డా దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యాకళాశాలను ప్రవేట్ పరం చేయడం పై నియోజకవర్గాలలో జరిగిన కోటి సంతకాల సేకరణ పత్రాలను 10 న జిల్లా కేంద్రాలకు పంపాలని ,15 న జిల్లా కేంద్రం నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , మాజీ ఎమ్మెల్యే , విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు,ఎమ్మెల్సీలు, జిల్లా వైసీపీ నాయకులు మరియు కనిగిరి నుండి జడ్పిటిసి గుంటక తిరుపతి రెడ్డి , గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు రెడ్ క్రాస్ భరోసా




కావలి,
42 గిరిజన కుటుంబాలను పి4 పథకంక్రింద రెడ్ క్రాస్ దత్తతతీసుకుంటున్నట్లు కావలి రెడ్ క్రాస్అధ్యక్షులు, ఆర్డీఓయం.సన్నీవంశీకృష్ణ తెలిపారు.సోమవారం రెడ్ క్రాస్ భవనంలోఆర్డీఓ మాట్లాడుతూ,కావలి పట్టణ శివార్లలోని చెరువుకట్ట గిరిజన సంఘంలో స్థానిక వార్డు సచివాలయ సిబ్బందితో కలసి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ బృందం సర్వే చేసి 42 కుటుంబాలను గుర్తించిందని అన్నారు. అందులో 10 కుటుంబాలలోని యువతులకు కుట్టు శిక్షణ లేదా ఇతర నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని, 30 కుటుంబాలలోని విద్యార్థులకు విద్యాపరమైన శిక్షణ, పాఠశాలకు వెళ్లేందుకు సైకిళ్లను అందజేస్తామని, ఐదుగురు ఒంటరి వృద్ధ మహిళలకు ప్రతీ నెలా బియ్యం, నిత్యావసర సరకులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదుగురు వృద్ధ మహిళలకు రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్ సమకూర్చిన బియ్యం, నిత్యావసర సరకులు, కూరగాయలు అందజేశారు.ఈ సందర్భంగా మనోహర్ ను ఆర్డీఓ అభినందించారు.ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె. హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవింగ్ నడిపిన వ్యక్తులపై భారీ జరిమానా



కావలి: కావలి రూరల్ ఇన్స్పెక్టర్ జి. రాజేశ్వరరావు త్రాగి వాహనాలు నడుపుతున్న టూ వీలర్ వారిని పట్టుకుని 5 మందిని కావలి ప్రిన్సిపల్ సివిల్ కోర్టు నందు జడ్జి వద్ద హాజరుపరచగా జడ్జి ఒక్కొక్కరికి10.000/లు రూపాయలు చొప్పున మొత్తం %=०%.50,000/లు జరిమానా విధించడం జరిగినది.ఎవరైనా వాహనదారులు త్రాగి డ్రైవింగ్ చేసినట్టు అయితే వారిని డ్రింకింగ్ డ్రైవింగ్ కింద అరెస్ట్ చేసివారిని కోర్టు ముందు జడ్జి వద్ద హాజరు పరుస్తాము.కావున వాహనదారులందరూ త్రాగకుండా వాహనాలను డ్రైవింగ్ చేసుకుంటూ క్షేమముగా ఇంటికి వెళ్ళవలసిందిగా కోరుచున్నాము. రాజేశ్వర రావు,ఇన్స్పెక్టర్ పోలీస్ కావలి రూరల్ పిఎస్ వారు తెలిపారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించిన అధికారులు

**-ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఇంటూరి -ఇంటూరికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**







లింగసముద్రం,
లింగసముద్రం గ్రామంలోని నివాసాలపై ప్రమాదకరంగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను ఎట్టకేలకు తొలగించారు.మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సుమారు పది ఇళ్లపై 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ తీగల వల్ల గ్రామంలో పలుమార్లు ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి.మేకలు గొర్రెలు కూడా చనిపోయాయి. నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలన్నా విద్యుత్ తీగల వల్ల కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందిం.దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన విద్యుత్తు తీగలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు.దీంతో లైన్ మార్చాలంటే ఖర్చు అవుతుందని అధికారులు చెప్పడంతో విద్యుత్ తీగల తొలగించేందుకు అవసరమైన నిధులను పంచాయతీ నుండి విడుదల చేయించేలా చొరవ తీసుకున్నారు.దీంతో పంచాయతీ నుండి నిధులు మంజూరు అవగానే విద్యుత్ అధికారులు ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించి ఊరు బయట నుండి విద్యుత్తు లైన్ ను లాగారు.దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్న తాము అనేకసార్లు ప్రజాప్రతినిధులకు ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎట్టకేలకు మా మొర విన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు విద్యుత్ తీగలను తొలగించి మీకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం నాగేశ్వరరావు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యుత్ తీగలు తొలగించేలా చేసినందుకు గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏడీఈ విజయ్ బాబు,డిఈ వీరయ్య,ఏఈ ఫిరోజ్, పంచాయతీ కార్యదర్శి మాధవరావు,విద్యుత్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఇస్కాన్ రథయాత్ర ట్రయిల్ రన్ ప్రారంభం



కావలి,
మంగళవారం ఉదయం గ%శీ%. 9.30 లకుఇస్కాన్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో 13వ తేదీన జరుగు రథయాత్ర యొక్క ట్రైల్ రన్ జరుగును.కావున ఇస్కాన్ లైఫ్ మెంబెర్స్ మరియు కమిటీ సభ్యులు కృష్ణ భగవాన్ భక్తులు పాల్గొనవలసినదిగా మనవి. రథయాత్ర బయలుదేరు ప్రదేశము సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద నుండి ప్రారంబంచెదరు.బయలుదేరు సమయము ఉదయం 9, 30 నిమిషములకు రూట్ మ్యాప్......%వీ. =. వా% ఆఫీసు ,%గావీ% బేకరీ సెంటర్, ఫైర్ ఆఫీసు రోడ్ క్రిస్టియన్ పేట మెయిన్ రోడ్డు ,కో-ఆపరేటివ్ కాలనీ,ట్రంకు రోడ్డు ,విష్ణాలయం వీధి ,పోలేరమ్మ అరుగుకృష్ణుడి బొమ్మ సెంటర్ ,5 లాంతర్ల సెంటర్ జెండా చెట్టు,గుర్రం పెట్రోల్ బంక్ వరకు, చివరగాదొడ్ల మనోహర్ రెడ్డి నారాయణ కళ్యాణ మండపం వరకు దిగ్విజంగా జరుగును అని కమిటీ నిర్వహుకులు తెలిపారు.

# అగ్ని వీరులుగా ఎస్కేపి ఎన్సిసి విద్యార్థులు

స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుతున్న ఎన్సిసి విద్యార్థులు ౧.మధు (బి ఎస్ సి), దీ. మహేంద్ర (బీకాం) అగ్నివీరులుగా ఎంపికయ్యారు. ఇండియన్ ఆర్మీలో భాగమైనటువంటి అగ్ని వీర్ ఉద్యోగానికి నిర్వహించే పరీక్ష, ఫిజికల్ మరియు మెడికల్ టెస్టులలో అర్హత పొంది అగ్ని వీరులుగా ట్రైనింగ్ పూర్తి చేశారు. ౧. మధు 3 జువీజు ఎవత్‌వతీ భోపాల్ నందు ఏడు నెలల ట్రైనింగ్ పూర్తి చేసుకుని ఉత్తరప్రదేశ్ లోని మీరట్ 622 జువీజు బెటాలియన్ లో పోస్టింగ్ తీసుకోవడం జరిగింది. దీ. మహేంద్ర వీజు+ బెంగళూరు నందు ఏడు నెలల ట్రైనింగ్ పూర్తిచేసుకుని పంజాబ్ లోని పటాన్ కోట్ 202 ఇంజనీర్ లో పోస్టింగ్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య గారు మాట్లాడుతూ కళాశాల నుండి ఇదివరకే 12 మంది అగ్ని వీరులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మధు, మహేంద్ర అగ్ని వీరులుగా ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని చెప్తూ విద్యార్థులను అభినందించారు. కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, కామర్స్ శాఖాధ్యక్షులు రాఘవేంద్ర ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ కే గోపి నాయక్, డాక్టర్ ఆర్. నాగరాజు బసవరాజు, అల్తాఫ్, రిటైర్డ్ కామర్స్ అధ్యాపకులు అన్వర్ భాష, ఫిజికల్ డైరెక్టర్ ఖ. సురేష్ , ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అందరూ మధు, మహేంద్ర లను అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లలో వివక్షత మానుకోవాలి

**-ప్రభుత్వమే తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి - రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు**

రేపల్లె.. 12 25 వేమూరు నియోజకవర్గ పరిధిలో రైతులు పండించిన ధాన్యముకు ప్రభుత్వం ప్రకటించినా రైతులకు మద్దతు ధర లభించడం లేదని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ని కలిసి వినతి పత్రాన్ని అందచేసిన వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు
ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో జరుగుతున్న కొద్దిపాటి ధాన్యం కొనుగోలు సైతం నత్తనడక సాగుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను టెక్నికల్ అసిస్టెంట్,డివిజనల్ అసిస్టెంట్లుగా నియమించటం వలన తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ధాన్యము కొనుగోలు చేస్తూ రైతులపట్ల వివక్షత చూపుతున్నారన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధాన్యం తేమ 17% గా ఉన్నందున కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని 22% శాతంగా పెంచాలని,దళారుల వ్యవస్థను కూడా అధికారులు కట్టడి చేయాలని అశోక్ బాబు కోరారు. అదే విధముగా సకాలంలో రైతుకు యూరియా అందకపోవటం వలన మరియు తుఫాన్ల వలన కురిసిన వర్షాలకు కారణంగా దిగుబడి తగ్గినందున ధాన్యం కొనుగోలు నిబంధనలను సరళం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే రైతుల వద్ద నుండి తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు జరపాలని, కొనుగోళ్లలో వివక్షత చూపించకుండా ప్రభుత్వం అధికారులు సారధ్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహించి రైతును ఆదుకోవాలి అశోక్ బాబు కోరారు.
అశోక్ బాబు తో పాటు రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గాదె శివరామకృష్ణ రెడ్డి భట్టిప్రోలు మండలం కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు ,పల్లికోన గ్రామ సర్పంచ్ బొల్లేదు ప్రతాప్ ,పెద్దిశెట్టి రాంబాబు ,బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్ ,నాయకులు జల్లి జోషీకాంత్ ,జంగం వాసు ,మోర్ల కోటయ్య చిలకా రత్నబాబు , నూతక్కి జశ్వంత్ రాజ్ చిలుమూరి ప్రశాంత్ పడమటి శ్రీనివాస్(వాసు),వేల్పూరి నాగేశ్వరరావు,పంతగాని నాంచారయ్య , తదితర నాయకులు రైతులు ఉన్నారు.



# వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి టీచర్ ఫెడరేషన్ అధ్యక్షులుగా.. శ్రీధర్.

బాపట్ల కొల్లూరు మండలం చిలుమూరు గ్రామానికి చెందిన ఉద్యోగ పరీక్ష లో నిష్ణాతుడు స్థానిక ఎంపీటీసీ సభ్యులు అమిరిశెట్టి శ్రీధర్ ను వేమూరు నియోజకవర్గం ఇంచార్జ్ వరకుటి అశోక్ బాబు సూచన తో మాజీ ముఖ్యమంత్రి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వేమూరు నియోజకవర్గం టీచర్ ఫెడరేషన్ అధ్యక్షులు గా నియమించినట్టు నియామక ఉత్తర్వులు అందినట్టు తెలిపారు శ్రీధర్ మాట్లాడుతూ తన శక్తి వంచన లేకుండా పార్టీ పట్ల ఉపాధ్యాయులు పాత్ర మరింత పెరిగే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని అన్నారు ఈ నియామకం పట్ల వేమూరు నియోజకవర్గం నేతలు డాక్టర్ యన్నం సురేష్ ,కనపర్తి మోహన్ రావు, సూరపనేని వెంకటేశ్వరరావు, దున్న వెంకయ్య, కూచిపూడి మోషే గరిక రమేష్, పిల్లి బుజ్జి, సుగ్గన అశోక్ పలువురుఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు

# మంత్రి సత్య ప్రసాద్ చొరవతో తీర ప్రాంతంలో రహదారులకు మహర్దశ.........




రేపల్లె..
తీరప్రాంతంలో తారు రోడ్లు తళతళా మెరుస్తున్నాయి. గుంతల రోడ్ల కష్టాలు తీరుతున్నాయి. అభివృద్ధి సాధకుడు మంత్రి అనగాని సత్యప్రసాద్ సారథ్యంలో రేపల్లె నియోజకవర్గంలో రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. నియోజకవర్గంలో ధ్వంసమైన రోడ్ల అభివృద్ధితో పాటు స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి దాదాపు 100 ఏళ్లుగా రోడ్లు లేని మారుమూల గ్రామాల్లో సైతం కొత్తగా రోడ్ల నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయిస్తున్నారు.
స్వాతంత్యానికి పూర్వం నుంచి అంటే 100 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని బండికాయలమోటు గ్రామ ప్రజల ఇబ్బందులను గమనించిన మంత్రి అనగాని రూ.3 కోట్ల 50 లక్షల గ్రాంట్ నుంచి నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం బండికాయలమోటు గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. అలాగే మంత్రి అనగాని చొరవతో వందేళ్లుగా సరైన రోడ్డుకు నోచుకోని పోటుమెరక గౌడపాలెం గ్రామానికి కోటి రూపాయల డీఎంఎఫ్ నిధులతో నూతన రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తమ వందేళ్ల రోడ్లు కల సాకారం అవుతుండంతో బండికాయలమోటు, పోటుమెరక గౌడపాలెం గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీరప్రాంతం రేపల్లె నియోజకవర్గంలో పల్లె పల్లెనా నిర్మితమవుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లతో గుంతల రోడ్ల కష్టాలు తీరుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి అంటే అనగాని...అనగాని అంటే అభివృద్ధి రేపల్లె నియోజకవర్గ ప్రజానీకం ముక్త కంఠంతో నినదిస్తోంది..



## చర్చి నిర్మాణానికి ఐదు లక్షల చెక్కు అందజేసిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలెం రాజు

రేపల్లె..
ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మరింత చేరువై నిజ దేవుని గ్రహించుకునే అవకాశం ప్రజలకు కలగాలని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కతేపల్లి షాలెం రాజు తెలియజేశారు, సోమవారం మండలంలోని చెన్నుపల్లి వారి పాలెం లో నూతనంగా నిర్మించిన బేతేలు ప్రార్థన మందిరం ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా షాలెం రాజు మాట్లాడుతూ రేపల్లె పరిసర ప్రాంతాల్లో బేతేలు ప్రార్థన మందిరం ద్వారా ప్రజలు నిజ దేవుడ్ని తెలుసుకునే విధంగా సువార్త అందించబడుతుందని గుర్తు చేశారు ఈ ప్రార్థన మందిరం ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు మేలు జరగాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా చర్చి నిర్మాణం కోసం ఐదు లక్షల రెండు రూపాయిలు విరాళంగా అందజేశారు,
కార్యక్రమంలో పాస్టర్ ముత్తిరెడ్డి ఎలీషా,వివిధ సంఘాల పాస్టర్లు, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు, సంఘస్తులు పాల్గొన్నారు

# శీతాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి:

**- వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక :**

తెనాలి జిల్లా
శీతాకాలంలో ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా చలి నుండి శరీరాన్ని కాపాడుకుంటూ ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ రుతువులలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు వ్యాధుల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు చల్లని చలికాలంలో ఆరోగ్యం పై చాలా ప్రభావాన్ని చూపుతాయన్నారు శీతాకాలంలో దగ్గు జలుబు గొంతు నొప్పి వైరల్ జ్వరాలు ఆస్తమా చర్మం పొడిబారడం ఎక్కువగా వస్తాయన్నారు . చలికాలంలో తేమశాతం బాగా తగ్గిపోవడంతో చర్మంలోని తేమ ఇగిరిపోయి చర్మం పొడి బారిపోతుందన్నారు . పెదవులు చెంపలు, చిట్లిపోవడం కాళ్లు చేతులలో పగుళ్లు రావడం దురద తోడవడం వంటి సమస్యలు వస్తాయన్నారు . పొడి బారిన చర్మమునకు మాయిశ్చరైజర్ క్రీములు , కొబ్బరి నూనె వంటివి లేపనం చేయాలన్నారు. దాహం వేసినా , వెయ్యకపోయినా నీరు ఎక్కువగా తీసుకోవాలన్నారు . గోరువెచ్చ నీటితో స్నానం చేయాలన్నారు చలికాలంలో రక్తనాళములు , సిరలు , ధమనులు సంకోచించి బీపీ పెరిగి గుండెపోటు గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు చలికి కీళ్లు బిగుచుకుపోయి కదలికలు కష్టంగా ఉంటాయని , దానిని నివారించేందుకు కీళ్లను తరచూ కదిలిస్తూ ఉండాలన్నారు . చలికాలం జీర్ణశక్తి మందగిస్తుందని కూరగాయలు , పండ్లు , తీసుకుంటు క్రొవ్వులు, పాల ఉత్పత్తులు , మాంసం తక్కువగా తీసుకోవాలన్నారు చిన్నపిల్లలు వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులు , ఊపిరితిత్తులు , ఆస్తమా రోగులు మంచు పడే సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు తెల్లవారుఝామున పొగమంచు ఎక్కువగా ఉంటుందని , సూర్యోదయం తర్వాతనే నడవడం , వ్యాయామం చేసుకోవాలన్నారు చలి నుండి రక్షణ పొందడానికి ఉన్ని దుస్తులు , స్వెటర్లు, మాస్కులు, మఫ్లర్లు వాడాలన్నారు శీతాకాలంలో ఋతువులలో వ్యాధులతో బాధపడే పడేవారు సమీపంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి అందెబాలచంద్రమౌళి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ , హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత కనపర్తి..

రేపల్లె... : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అవనిగడ్డకు చెందిన పార్టీ కార్యకర్త గరికిపాటి పోతురాజును పరామర్శించారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పోతురాజును కనపర్తి శ్రీనివాసరావు ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులను కోరారు.ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని వారిని కోరారు ఈ పరామర్శ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, కర్రా సుధాకర్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, మేడికొండ విజయ్,గుంటూరు వినయ్,అడపా శ్రీను, కొల్లూరి వాసు,కొల్లూరి ఇమ్మానియేలు,కమ్మిలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత.

గుంటూరు
గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం మంచాల గ్రామం అడ్డరోడ్డు వద్ద చెరుకుపల్లి గ్రామం నుండిఅక్రమంగా రేషన్ తరలిస్తున్న ఆటోను చేబ్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆటోలో 56 బస్తాలు సీలు వేసిన బ్యాగులు నాలుగు ప్లాస్టిక్ బ్యాగులు మొత్తం 60 బ్యాగులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్ కొండేటి రమేష్ పై 6%ఝ% కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు..



# ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

## -అన్ని మండల కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 8
జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించు కునేలా ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. మొదటి దశ ఎన్నికలు నిర్వహించనున్న గుమ్మడిదల, హత్నూర ,కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాలల్లో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయాలని కోరారు. అదే విధంగా రెండవ దశలో ఎన్నికలు జరగనున్న అందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్ పల్లి,



జహీరాబాద్ మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు డిసెంబర్ 10 నుండి 12 వ తేదీలోపు సంబంధిత మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మూడవ దశ ఎన్నికలు జరగనున్న కల్హేర్, కంగిటి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో నిర్ణీత తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియో గించుకోవాలని కోరారు.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

## -జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 8
విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఉద్బోధించారు. సోమవారం కలెక్టర్ సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కాలేజీలోని విద్యా, మౌలిక వసతుల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కాలేజీ ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, కోర్సుల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. కాలేజీ మొత్తం విస్తీర్ణం, విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న కోర్సులు, రోజు వారి హాజరు, బోధన విధానం తదితర వివరాలను కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్లాస్‌రూమ్‌లలోకి వెళ్లి బోధనా ప్రక్రియ ఎలా సాగుతోంది, సిలబస్ పూర్తయిందా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాలేజీకి హాస్టల్ వసతి



ఉంటే మరింత మంది విద్యార్థులు కళాశాలలో చేరే అవకాశముందని కళాశాల సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ హాస్టల్ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరికీ తమకంటూ ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలగా, క్రమశిక్షణతో చదివితే, తప్పకుండా ఉన్నత స్థాయికి ఎదగ వచ్చన్నారు. విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అన్నారు. ప్రతి అవకాశం వినియోగించుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భనలో తహసిల్దార్ బాల్ రాజ్ ,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కంది, ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్

సంగారెడ్డి, డిసెంబర్ 08 (
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు కాపాడేందుకు సంగారెడ్డి రూరల్ పోలీసులు సోమవారం కంది, ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. గ్రామాల ప్రధాన వీధుల్లో, గూడెం ప్రాంతాల్లో పోలీసులు మార్చ్ నిర్వహించగా, ప్రజలు కూడా శాంతి భద్రతల పట్ల సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని తరహా చర్యలు తీసుకుంటున్నట్టు పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో డి.ఎస్.పి సత్తయ్య, సంగారెడ్డి రూరల్ సి.ఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి, ఎస్.ఐ హారిక, ఎస్.ఐ రఫియుద్దీన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపించండి.. గ్రామ సమస్యను పరిష్కరిస్తా.. పౌల్

## -జిల్లాలో ఆదర్శ గ్రామంగా మారుస్తా-గ్రామం లోని ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా మారుస్తా

టేక్మాల్, డిసెంబర్ 08(
మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పౌల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి, తనకు ఓటు వేసి గెలిపిస్తే జిల్లాలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పౌల్ అన్నారు.సోమవారం ఆయన గ్రామంలో గడప గడపకు తిరుగుతూ అధికారులు తనకు కేటాయించిన గుర్తును చూపిస్తూ ప్రజలను ఓటును అభ్యర్థించారు. అదేవిదంగా గ్రామంలో డ్రైనేజీలు, వీధి లైట్లు, విద్య,వైద్యం పై ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు. గ్రామంలో అత్యవసర పరిస్థితికి 108 వాహనం అందుబాటులో ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు.అలాగే తుంబులేశ్వర ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా మారుస్తానని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటానని హామీఇచ్చారు..ప్రజలకు ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకపోయినా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. తనను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# కవలంపెట్ కాంగ్రెస్ గ్రామ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి శ్రీశైలమే

## -స్పష్టం చేసిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, డిసెంబర్ 8 (
కంది మండలం కవలంపెట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కుమ్మరి శ్రీశైలం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాడని, అధికారంలో లేని 10 ఏళ్లు కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నాడని జగ్గారెడ్డి ఒక ప్రకటనలో తెలిపాడు. కుమ్మరి శ్రీశైలమే కవలంపెట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కవలంపెట్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుందిగల్ల రాజేందర్ రెడ్డి సైతం కుమ్మరి శ్రీశైలం కు మద్దతు గా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేస్తున్నారని జగ్గారెడ్డి అన్నారు. కేవలం కుమ్మరి శ్రీశైలం మాత్రమే కవలంపేట గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అని, ఈ విషయం ప్రజలు గమనించాలని జగ్గారెడ్డి తన ప్రకటన లో స్పష్టం చేశారు.



# సంగారెడ్డి జిల్లా వైద్య శాఖాధికారి ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం

సంగారెడ్డి, డిసెంబర్ 08
సంగారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. వసంతరావు ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం తీసుకోవడం జరిగింది జరిగింది. ఈరివ్యూ లో ప్రత్యేకంగా ఎన్ సి డి, టిబి, ఎంసి హెచ్ సర్వీసెస్ గురించి జిల్లాలోని మెడికల్ ఆఫీసర్ ల తో జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లో ప్రతి మెడికల్ ఆఫీసర్ కు నిర్దేశించిన ప్రోగ్రామ్స్ సంబంధించిన టార్గెట్స్ ను 100శాతం తప్పక చేయాలని, లేనిచో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్ అందరూ రెగ్యులర్గా పి హెచ్ సి లను విజిట్ చేసి వారికి సంబంధించిన పి హెచ్ సి లలో మానిటరింగ్ చేసి ప్రజారోగ్య కార్యక్రమాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఐ సదాశివపేట డాక్టర్ సునంద, అడిషనల్ డీఎంహెచ్ జహీరాబాద్ డాక్టర్ శైలజ, అడిషనల్ డిఎంహెచ్ఓ నారాయణఖేడ్ డాక్టర్ శ్రీనివాసరావు, డిటిసిఓ డాక్టర్ అరుణకుమారి, పిఓడిటిటి డాక్టర్ శశాంక్, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ కే నాగనిర్మల, మలేరియా ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్సిడి ఎయిడ్స్ లెప్రసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ రెడ్డి, డి పి హెచ్ ఎన్ ఓ మధులత పాల్గొన్నారు.



# సంగారెడ్డి శిశు గృహాను ఆకస్మిక తనిఖి చేసిన జిల్లా జడ్జి

సంగారెడ్డి, డిసెంబర్ 08
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం సోమవారం శిశు గృహ, సఖి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య తనిఖి నిర్వహించటం జరిగినది. ఈ తనిఖితనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరన్నారు.



# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 08 : ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని,పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులుసమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్
పి. ప్రావీణ్య సూచించారు. సదాశివపేట మండలం మద్దికుంట చౌరస్తాలోని కింగ్స్ ఫంక్షన్ హాల్ లో మొదటి దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి కీలకమైన పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ నిర్ణీత సమయంలోపు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు జాబితాను అనుసరిస్తూ ఓటర్లను నిర్ధారించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలాన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, తహసిల్దార్లతహసిల్దార్ బాల్ రాజ్, ఎంపీడీవో లక్ష్మి, ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మొదటి దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సంగారెడ్డి మండలాల ప్రైసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు.



